సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం । 4 । ఏప్రిల్ । 2024



సమష్టి కృషితో విజయం సాధిద్దాం 8లో

ఎన్నికల్లో సమిష్టి కృషితో విజయం సాధిద్దామని పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.



అరకులోయలో భారీ వర్షం

అరకులోయ పట్టణంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి వాతావరణం చల్లబడింది. వేసవితాపం నుంచి ఉపశమనం లభించింది.

రంజాన్ వేళలు

పాడేరు, అరకు	ఇఫ్తార్ (గురు)	సహర్ (శుక్ర)
	6.14	4.32
రంపచోడవరం	6.28	4.38

న్యూస్‌రీల్

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు

కొయ్యూరు: మండలంలో గ్రామ వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. ఎం.భీమవరం గ్రామ సచివాలయానికి చెందిన తొమ్మిది మంది బుధవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న తమపై విపక్షాలు విమర్శలు చేయడం తగదన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలకు మనస్తాపానికి గురై రాజీనామాలు చేశామని వారు ప్రకటించారు. పేదలకు సేవ చేయడం తమకు ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు.

కొత్తపల్లి గీతను ఓడించాలి

- గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న కిల్లో సురేంద్ర

అరకులోయ రూరల్: కొత్తపల్లి గీతను ఓడించాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొత్తపల్లి గీత ఎస్టీ కాదని కూటమి తరఫున అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆమె ఎవ్వరూ ప్రోత్సహించవద్దని కోరారు. గతంలో ఆమెను గెలిపిస్తే ఏఒక్కరోజు ప్రజల సమస్యలపై పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏవిధంగా ఓటు అడుగుతారని విమర్శించారు. ఇటువంటి వ్యక్తుల కారణంగా గిరిజన హక్కులు, చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. గ్రామాల్లో ప్రచారానికి వచ్చే టీడీపీ, బీజేపీ, జనసేన నేతలను నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఏనాడూ కనిపించని కొత్తపల్లి గీతను ఓడించి తమ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. గిరిజన సంఘం నాయకులు బాలదేవ్, రామన్న, జగన్నాథం పాల్గొన్నారు.

కొండరెడ్ల గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

- రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ఆదేశం

రంపచోడవరం: ఏజెన్సీలోని కొండరెడ్ల గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ఆదేశించారు. ఆయన బుధవారం తన చాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కొండరెడ్ల గిరిజన గ్రామాల్లో అన్ని రకాల సదుపాయాల కల్పనకు ఐదేళ్లకు సంబంధించి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. పీటీజీలకు ఇప్పటి వరకు జరిగిన గృహనిర్మాణంపై, విద్యుత్ సదుపాయం, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుపై సమీక్షించారు. వీటి ప్రగతిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.ఏజెన్సీలో 300 గ్రామాల్లో సెల్‌నెట్ వర్క్ ఏర్పాటుపై నివేదిక కోరారు. ఏజెన్సీలోని పాఠశాలలకు పక్కా భవనాలు, తాగునీటి పథకాలు, పీహెచ్‌సీల్లో బర్త్ వెయిటింగ్ హాళ్లు, ఐదు కిలోమీటర్ల లోపు కొత్త విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఏజెన్సీలో కమ్యూనిటీ భవనాలు, మ్యూజియంలు ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన భవన నిర్మాణాలపై ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఏపీవో శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ అబ్బలోం, ఏజెన్సీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రకాశం, జీసీసీ డీఎం పార్వతీశ్వరరావు, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, ఈఈ డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

మళ్లీ అవస్థలు మొదలయ్యాయి



కూనవరం గ్రామానికి చెందిన నా పేరు సూరం చుక్కమ్మ. పోలియో కారణంగా పుట్టుకలోనే రెండు కాళ్లు చచ్చుబడ్డాయి. అప్పటి నుంచి మంచానికే పరిమితం అయ్యాను. టీడీపీ ప్రభుత్వంలో పింఛను అందుకోవాలంటే నరకం కనిపించేది. ఆటోలో పడుకోబెట్టి గ్రామపంచాయతీ వద్దకు తీసుకువెళ్లితే రెండు మూడు గంటలు వేచి ఉండాల్సి వచ్చేది. జగనన్న ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ వల్ల ఇబ్బందులు తప్పాయి.వలంటీర్ ఇంటికి వచ్చి పింఛను ఇస్తున్నారు. ఇప్పుడు చంద్రబాబు నిర్వాకం వల్ల గ్రామసచివాలయానికి వెళ్లాల్సి వచ్చింది. మళ్లీ మాకు కష్టాలు మొదలయ్యాయి. మా అవస్థలు తప్పాలంటే మళ్లీ జగనన్నను **సీఎంను చేయాల్సిందే.**

మండుటెండలో నడుచుకుంటూ ఇంటికి



నా పేరు బల్లెం ముత్తమ్మ. మాది చింతూరు మండలం ఏజీకొడేరు ఒడ్డుగుంపు. అంధురాలైన నాకు వైఎస్ జగన్ ప్రభుత్వంలో నెలకు రూ 3 వేలు ప్రతినెలా వలంటీరు ద్వారా అందుతోంది. మూడో తేదీ అయినా పింఛను రాకపోవడంతో ఆరాతీయగా ఈనెల వలంటీర్లు పింఛను ఇవ్వరని, సచివాలయం వద్దకు వెళ్లాలని చెప్పారు. దీంతో మనవరాలి సాయంతో కిలోమీటరు దూరంలో వున్న గ్రామ సచివాలయానికి మండుటెండలో నడుచుకుంటూ వెళ్లాను. తీరా అక్కడకు వెళ్లిన తరువాత ఈరోజు పింఛను సొమ్ములు రాలేదు, రేపు ఇస్తామని మండుటెండలో నడు**చుకుంటూ ఇంటికి చేరుకున్నాను. వలంటీర్ లేకనే ఇబ్బందులు.**

వృద్ధులంటే చంద్రబాబుకు చులకన



పెదబయలు మండలం బోయరాజులతోట గ్రామానికి చెందిన నా పేరు కిల్ల కోమలమ్మ. ప్రతినెలా పింఛను వలంటీర్ ద్వారా అందేది. ఈనెల మూడో తేదీ వచ్చినా వలంటీర్ రాలేదు. చంద్రబాబు కారణంగా వలంటీర్లకు బాధ్యతలు తప్పించారని, ఇక్కడ నుంచి గ్రామ సచివాలయానికి వెళ్లి పింఛను తీసుకోవాలని చెప్పారు. వృద్ధాప్యంలో ఉన్న నాకు నడవడానికి శక్తి లేదు. జగన్‌బాబు మా సమస్యలు తెలుసుకుని ఇంటివద్దకే పింఛను పంపించేవారు. చంద్రబాబు చేసిన పనివల్ల పింఛను పొందేందుకు ఇబ్బందులు పడాల్సి **వచ్చింది. వృద్ధులంటే ఆయనకు చులకనభావం.**

పింఛను కోసం పడిగాపులు పడ్డా



నా పేరు పాంగి రాములమ్మ. మాది జి.మాడుగుల మండలం చేపల్లి గ్రామం. వృద్ధాప్యం వల్ల అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. గత నెల వరకు వలంటీర్ ఇంటికి తీసుకువచ్చి ఇచ్చేవారు. ఈనెల 3వ తేదీ వచ్చిన పింఛను ఇచ్చేందుకు వలంటీర్ రాలేదు. చంద్రబాబు నిర్వాకం వల్ల ఈనెల నుంచి గ్రామ సచివాలయానికి వెళ్లి పింఛను తీసుకోవాల్సి వస్తోంది. నేను కదల్లేని పరిస్థితిలో ఉన్నా. ఎవరూ లేకపోవడంతో మనవడి సాయంతో బైక్‌మీద కూర్చొని 4 కిలోమీటర్ల దూరంలోని సింగర్బ గ్రామ సచివాలయానికి బుధవారం వచ్చి పడిగాపులు పడాల్సి **వచ్చింది**. గతంలో వలంటీర్ ఇంటి తలుపు కొట్టి ఇచ్చేవారు.

అగచాట్లు.. అష్టకష్టాలు

పింఛనుదారులకు గత **టీడీపీ ప్రభుత్వం**లో ఎదురైన కష్టాలు **మళ్లీ మొదలయ్యాయి.** ప్రతినెలా **ఒకటో తేదీన తెల్లా**రకముందే ఇంటికి వచ్చి **పింఛను ఇచ్చే** వలంటీర్ల సేవలు విప**క్షాల క్షుద్రరాజకీ**యాల కారణంగా **దూరమయ్యాయి.** గత టీడీపీ ప్రభుత్వం**లో మాదిరిగా పిం**ఛను కోసం మండు**టెండలో ఎన్నో అవ**స్థలు పడి గ్రామసచి**వాలయాలకు వెళ్లా**ల్సిన దుస్థితి ఎదురై**ంది.**

- పింఛను కోసం పం**డుటాకులకు** మళ్లీ పడిగాపులు
- ఒంట్లో ఓపిక లేకున్నా **ఎండలో** పడుతూ లేస్తూ అడుగులు
- చంద్రబాబు వల్లే ఈ దుస్థితి అంటూ దూషణలు

నేను సచివాలయానికి ఎలా వెళ్లేది?



ఎటపాక మండలం గొరిదేవిపే గ్రామా**నికి చెందిన నాపేరు రాజ్యలక్ష్మి.** పుట్టుకతోనే **దివ్యాంగురాలిని. రెండు కా**ళ్లు చచ్చుపడి పోవ**డంతో లేవలేని పరిస్థితి. గత** నెలవరకు గ్రామ **వలంటీర్ ఇంటికి తీసు**కువచ్చి పింఛన్ **ఇచ్చేవారు. ఇప్పుడు** గ్రామసచివాలయానికి **వెళ్లాలంటున్నారు. రెండు కా**ళ్లు సహకరించక **లేవలేని స్థితిలో ఉన్న నే**ను ఎలా వెళ్లాలి. **మాలాంటి వారి సమస్య గు**ర్తించి పింఛను ఇం**టి వద్దకు వచ్చి ఇచ్చేలా చర్య**లు చేపట్టాలి.



సింగర్బ సచివాలయం వద్ద పింఛను కోసం చెట్ల నీడన లబ్ధిదారులు



అనంతగిరిలో పింఛను కోసం గ్రామసచివాలయం వద్ద పడిగాపులు

సాక్షి, విశాఖపట్నం/సాక్షి, పాడేరు: వృద్ధాప్యం ఇబ్బంది పెడుతున్నా, అంగ వైకల్యం బాధిస్తున్నా, మంచం మీద నుంచి లేవలేకున్నా, ఒంట్లో ఓపిక లేకున్నా, అనారోగ్యం పీడిస్తున్నా టీడీపీ హయాంలో ఇచ్చే రూ.వెయ్యి పెన్షను కోసం కిలోమీటర్ల దూరంలో ఉన్న పంచాయతీ ఆఫీసులకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ గంటల తరబడి నిలబడాల్సి వచ్చేది. తమతో మరొకరిని వెంట బెట్టుకుని వెళ్లేవారు. దీంతో సాయం వెళ్లే వ్యక్తి ఆ రోజు కూలి సొమ్మును కోల్పోయేవారు. ఇలా ఒకసారి కాదు.. పలుసార్లు తిరిగితేనే తప్ప ఇచ్చే ఆ అరకొర పింఛను సొమ్ము చేతికొచ్చేది కాదు. ఇదంతా ఐదేళ్లకు ముందు చంద్రబాబు పాలనలో పరిస్థితి. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఆ పరిస్థితి సమూలంగా మారిపోయింది. నెలనెలా ఒకటో తేదీనే తూర్పు తెల్లారకుండానే పింఛనుదారుల ఇంటికే పింఛను సొమ్మును చేతిలో పెట్టే వ్యవస్థ వచ్చింది. అప్పటినుంచి వీరి కష్టాలకు అడ్డుకట్ట పడింది.ప్రతి నెలా పింఛను కోసం ఎదురు చూసే పరిస్థితి, కాళ్లీడ్చుకుంటూ దూరంగా వెళ్లాల్సిన దుస్థితి తప్పింది.

చంద్రబాబు దురుద్దేశం వల్లే కష్టాలు

హాయిగా, ఆనందంగా గడుపుతున్న పింఛనుదారులపై చంద్రబాబు బ్యాచ్‌కు కన్నుకుట్టింది. వారి సంతోషాన్ని తుంచేయాలన్న కోరిక పుట్టింది. ప్రతి నెలా ఇంటికి పింఛను సొమ్ము తెచ్చిచ్చే వలంటీర్లను అడ్డు తొలగిస్తే తమ లక్ష్యం నెరవేరుతుందన్న దురుద్దేశంతో ఎన్నికల కమిషన్‌కు తప్పుడు ఫిర్యాదులు చేయించి తాను అనుకున్నది సాధించగలిగారు. బాబు పుణ్యమాని ఇప్పుడు వారికి ఒకటో తేదీన పింఛను ఇంటికి వచ్చి ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది.చంద్రబాబు వల్లే తమకీ కష్టాలంటూ దూషిస్తూ, శాపనార్థాలు పెడుతున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే తమకు ఈ తిప్పలు తప్పుతాయని వారు పేర్కొంటున్నారు.

రోజంతా పడిగాపులు

వాస్తవానికి ప్రతినెల మాదిరిగానే ఈనెల కూడా పెన్షను సొమ్ము ఇంటికే వచ్చి ఇస్తారని ఆశించిన పింఛనుదారులు సచివాలయాలకు వెళ్లి తీసుకోవాలన్న చేదు నిజాన్ని ఆలస్యంగా తెలుసుకున్నారు. బుధవారం నుంచి పెన్షన్ల పంపిణీ జరుగుతుందన్న సమాచారంతో ఉదయం నుంచే ఓపిక కూడగట్టుకుని, అవస్థలు పడుతూ సచివాలయాలకు క్యూ కట్టారు. కిలోమీటర్ల దూరంలో ఉన్న సచివాలయాలకు ఎండలో నడుచుకుంటూ వెళ్లి మధ్యాహ్నం వరకు ఇబ్బందులు పడ్డారు.

సాయంత్రం నాలుగు నుంచి పంపిణీ

జిల్లావ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటల నుంచి పింఛను పంపిణీ ప్రారంభంకాగా జీకేవీధి, రాజవొమ్మంగి, ముంచంగిపుట్టు, డుంబ్రిగుడ మండలాల్లో పంపిణీ ప్రారంభం కాలేదు. జిల్లాలో 1,27,894 మంది పింఛనుదారులు ఉండగాగా, బుధవారం రాత్రి 7.30 వరకు 6.14శాతం మేర 7,842 మందికి పింఛను సొమ్ము పంపిణీచేశారు.

పింఛనుకు వెళ్తూ మృత్యువాత..

మండుటెండలో పింఛను కోసం సచివాలయాలకు వెళ్తూ వృద్ధులు మృత్యువాత పడుతున్నారు. ఇలా బుధవారం అనంతగిరి మండలం వేలమామిడికి చెందిన పాడి సోములు మృతి చెందాడు.

రంపచోడవరం: మండలంలో 16 గ్రామసచివాలయాల పరిధిలో 4,678 మందికి రూ.1.23 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. బుధవారం రాత్రి వరకు 116 మందికి పంపిణీ చేశారు. లబ్ధిదారులు గ్రామ సచివాలయాలకు రావాల్సిన అవసరం లేదని, సచివాలయ సిబ్బంది గురువారం ఇంటింటికి వచ్చి అందజేస్తారని ఎంపీడీవో హరికృష్ణ తెలిపారు.

అరకులోయ రూరల్: మండలంలో 14 పంచాయతీల పరిధిలో 6,630 మంది లబ్ధిదారులు ఉండగా వీరికి రూ.2,05,57,000 అందజేయాల్సి ఉంది. బుధవారం మండల కేంద్రానికి చేరువలో పద్మాపురం, పెదలబుడు, చినలబుడు, చొంటి పంచాయతీల్లో 419 మందికి పంపిణీ చేపట్టామని ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు.

రాత్రి వరకు పంపిణీ సమాచారం

పింఛనుదారులు	పంపిణీ సంఖ్య	శాతం
1,27,894	7,842	6.13

పెదబయలు: మండలంలో సామాజిక పింఛనుదారులు 6,100 మంది ఉండగా బుధవారం 29 మందికి పంపిణీ చేశారు. రేపటినుంచి పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తామని ఎంపీడీవో వి.విగ్గిన్స్ తెలిపారు.

జి.మాడుగుల: మండలంలో 18 గ్రామసచివాలయాల పరిధిలో 6,752 మంది సామాజిక పింఛనుదారులు ఉన్నారు.బుధవారం 14 మందికి పింఛను అందజేశారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారికి ఇంటికి వచ్చి పింఛను ఇస్తామని గ్రామసచివాలయ సిబ్బంది చెప్పడంతో వెనుదిరిగారు.



గంగవరం: మర్రిపాలెం సచివాలయానికి అమ్మమ్మను తీసుకువెళ్తున్న మనవరాలు

కొయ్యూరు: మండలంలో సామాజిక పింఛన్ల పంపిణీ బుధవారం సాయంత్రం నుంచి మొదలుపెట్టారు. కొయ్యూరు,రాజేంద్రపాలెం, చీడిపాలెం తదితర గ్రామసచివాలయాల పరిధిలో 1793 మందికి పంపిణీ చేశారు.

గంగవరం : మండలంలోని పది గ్రామ సచివాలయాల పరిధిలో 4019 మంది లబ్ధిదారులు ఉండగా వీరికి రూ.1,19,24,000 పంపిణీ చేయాల్సి ఉంది. బుధవారం 401 మందికి పంపిణీ చేశామని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.

అడ్డతీగల : మండలంలో 22 గ్రామ పంచాయతీల పరిధిలో 5,676 మందికి సుమారు రూ.1.20 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది. 158 మందికి అందజేశారు.

చింతూరు: మండలంలో 13 గ్రామ సచివాలయాల పరిధిలో 5,169 మంది పింఛనుదారులకు రూ 1.64 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. వీరిలో 180 మందికి అందజేశారు.

చింతపల్లి రూరల్: మండలంలో 22 గ్రామసచివాలయాల పరిధిలో 9,623 మంది పింఛనుదారులకు రూ.2,95,51,500 వేలు పంపిణీ చేయాల్సి ఉంది. 51 మందికి పింఛను అందజేశారు.

రాజవొమ్మంగి: మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో 5,975 మంది పింఛనుదారులు ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి పింఛను పంపిణీ చేస్తామని అధికారులు చెప్పడంతో గ్రామ సచివాలయాలకు చేరుకున్నారు. బ్యాంకుల నగదు తీసుకురావడం ఆలస్యమవడంతో లబ్ధిదారులు పడిగాపులు పడాల్సి వచ్చింది. ఎంతకీ రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. మండలంలో 16 గ్రామ సచివాలయాల పరిధిలో 5,975 మందికి రూ.1.94 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. గురువారం ఉదయం నుంచి పంపిణీ జరుగుతుందని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు తెలిపారు.

ముంచంగిపుట్టు: మండలంలో 18 గ్రామసచివాలయాల పరిధిలో 6,387 మందికి రూ.1,90,50,00 వేలు పంపిణీ చేయాల్సి ఉంది. బుధవారం రాత్రి నుంచి పించయ్యపుట్టు, బంగారుమెట్టలో మొదలు పెట్టినట్టు ఎంపీడీవో కిరణ్‌కుమార్ తెలిపారు.

అనంతగిరి: మండలంలో 21 గ్రామసచివాలయాల పరిధిలో 6,174 మందికి పింఛను పంపిణీ చేయాల్సి ఉంది. మండలంలోని అన్ని గ్రామసచివాలయాల పరిధిలో బుధవారం సాయంత్రం నుంచి పింఛన్ల పంపిణీ చేపట్టి 159 మందికి అందజేశారు.

హుకుంపేట: మండలంలో 26 గ్రామసచివాలయాల పరిధిలో 7,325 మంది పింఛనుదారులకు రూ.2,29,75,000 అందజేయాలి. వీరిలో 416 మందికి పంపిణీ చేశారు.

దేవీపట్నం: మండలంలో 10 గ్రామసచివాలయాల పరిధిలో 4,475 మందికి రూ.1,32,87,00 పంపిణీ చేయాల్సి ఉంది. ఇందుకూరు, శరభవరం గ్రామసచివాలయాల పరిధిలో సుమారు 509 మందికి మాత్రమే పింఛన్లు పంపిణీ చేశారు.

వీఆర్‌పురం: మండలంలో 3,777 మందికి రూ.1.13 కోట్ల మేర పంపిణీ చేయాల్సి ఉంది. బుధవారం 564 మందికి పింఛను పంపిణీ చేశారు.

ఎన్నో అవస్థలు పడి..



పాడేరు పాతబస్టాండ్‌కు చెందిన అక్కాతమ్ముడు విజయలక్ష్మి, నరసింగరావుకు సామాజిక పింఛన్ ఆధారం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతినెలా వారు ఇంటి వద్దే సామాజిక పింఛను పొందేవారు. ఈనెల పింఛను పొందేందుకు వారు రెండు రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు. పాతబస్టాండ్‌లోని వారి ఇంటి నుంచి పాత పాడేరు గ్రామసచివాలయానికి కాలినడకన వెళ్లి సాయంత్రం ఆరు గంటలకు వారు పింఛను పొందారు.



కొయ్యూరు: రాజేంద్రపాలెం సచివాలయంలో పింఛను కోసం గుమిగూడిన లబ్ధిదారులు



హుకుంపేట: పింఛను కోసం కాలినడకన గ్రామసచివాలయానికి వెళ్తున్న వృద్ధులు



కూనవవరం సచివాలయానికి ఎదురుగా పింఛను కోసం వేచి ఉన్న వృద్ధులు



వీఆర్‌పురం: రాజుపేట గ్రామ సచివాలయం వద్ద పింఛనుకోసం వేచి ఉన్న వృద్ధులు



పింఛనుకోసం రాజవొమ్మంగి సచివాలయానికి వచ్చిన లబ్ధిదారులు

మెరుగైన సమాజానికి ఓటు హక్కుతో పునాది

- కలెక్టర్ విజయ సునీత
- పాడేరులో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం



స్వీప్ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయసునీత, జేసీ, పీవో, సబ్ కలెక్టర్



థింసా నృత్యం చేస్తున్న కలెక్టర్ విజయసునీత, జేసీ భావన, సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డి, డీఆర్వో

సాక్షి, పాడేరు: మెరుగైన సమాజం, ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు ఓటు హక్కు పునాది అని కలెక్టర్ ఎం.విజయ సునీత అన్నారు. స్థానిక గురుకుల కళాశాలలో ఓటు హక్కు వినియోగం (స్వీప్)పై బుధవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని పటిష్టమైన ప్రజాస్వామ్యానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో 7.70 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, ఈనెల 14వతేదీ వరకు అర్హుల నుంచి కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 18ఏళ్లు దాటిన యువతీ,యువకులంతా కొత్త ఓటర్లుగా నమోదు కావాలన్నారు. జిల్లాలోని 22 మండలాల్లో స్వీప్ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేలా మారుమూల గ్రామాల్లోనూ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వచ్చే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లంతా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలోని 1021 పోలింగ్ కేంద్రాల పరిధిలో 90శాతం పోలింగ్ లక్ష్యంతో ఓటర్లను చైతన్య పరుస్తున్నామని పాడేరు, అరకులోయ, రంపచోడవరం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారులు భావన, ప్రశాంతకుమార్ తెలిపారు. ఓటర్లంతా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. పాడేరు ఏఎస్పీ ధీరజ్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత చర్యలు చేపడుతున్నామని, పోలింగ్‌ను అడ్డుకునే చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. స్వీప్ ప్రచార పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కె.కోడాపల్లి గిరిజన మహిళల కోలాటం, థింసా నృత్యం అలరించారు. కలెక్టర్ విజయసునీత, జేసీ భావన, పాడేరు సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డి, డీఆర్వో పద్మావతి వారితో కలిసి థింసా నృత్యం చేశారు. పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్, రంపచోడవరం సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ కోలాటంలో పాల్గొని ఉత్సాహపరిచారు. ఓటు హక్కు వినియోగంపై మహిళలకు రంగులవల్లుల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ఆర్.లక్ష్మి, ఎన్.పద్మ, ఎస్.శ్యామలలకు కలెక్టర్, ఇతర అధికారులంతా బహుమతులు అందజేశారు. ఎస్‌డీసీ శర్మ, డీఆర్‌డీఏ పీడీ మురళీ, ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

పాడేరు ఘాట్‌లో ఘోర ప్రమాదం

వారంతా వలస కూలీలు.. ఉపాధికోసం పొట్ట చేత పట్టుకుని ఒడిశా నుంచి వ్యాన్‌లో విజయవాడ బయలుదేరారు. పాడేరు ఘాట్‌రోడ్డులో ఏసు ప్రభువు విగ్రహం మలుపు వద్దకు వచ్చేసరికి వ్యాన్ అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఐదుగురికి తీవ్రంగా, 23 మందికి స్వల్పగాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం రాత్రి 10 గంటల సమయంలో జరిగింది. వెంటనే పోలీసులు, ఘాట్‌రోడ్డులో వెళ్లే ప్రయాణికులు క్షతగాత్రులను బయటకు తీసి పాడేరు జిల్లా ఆస్పత్రికి 108 వాహనాల్లో తరలించారు.





సొన్ను మృతదేహం, (ఇన్‌సెట్) మృతురాలు జయంతి (ఫైల్)



పాడేరు జిల్లా ఆస్పత్రికి క్షతగాత్రులను 108 వాహనంలో తీసుకువచ్చిన సిబ్బంది

8లో

క్లుప్తంగా

కాఫీ తోటలు దగ్ధం



రచ్చపల్లిలో దగ్ధమైన కాఫీ తోట

జి.మాడుగుల: మండలంలో సింగర్బ పంచాయతీ రచ్చపల్లి గ్రామంలో గిరిజన రైతుకు చెందిన రెండు ఎకరాల కాఫీ తోట బుధవారం సాయంత్రం దగ్ధమైంది. రచ్చపల్లి గ్రామంలో గల సెర్రెకి కళ్యాణంకు చెందిన రెండు ఎకరాలు కాఫీ తోట పూర్తిగా కాలిపోయింది. ఆకస్మాత్తుగా ప్రమాదం జరిగిందని, కారణాలు తెలియడం లేదని, ఘటనలో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం జరిగినట్టు బాధిత రైతు వాపోతున్నాడు. ఉన్నతాధికారులు స్పందించి పరిహారం అందించి బాధిత రైతును ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు



ర్యాలీలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ కావూరి చైతన్య

వీఆర్ పురం: ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని , దానిని సద్వినియోగం చేసుకోవాలని చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య అన్నారు. మండల కేంద్రంలోని రేఖపల్లిలో బుధవారం జరిగిన ఓటు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో చైతన్య మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన వెంట తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో విజయం సాధిద్దాం



మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

- అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, అసెంబ్లీ అభ్యర్థి మత్స్యలింగాన్ని గెలిపిద్దాం
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

అరకులోయ టౌన్: వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా సమన్వయంతో సమష్టి కృషిచేసి పనిచేసి సార్వత్రిక ఎన్నికల్లో అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ గుమ్మ తనూజరాణి, అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపిద్దామని పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పిలుపనిచ్చారు. మండలంలోని పద్మాపురం పంచాయతీ, రణజిల్లెడలో బుధవారం జరిగిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. రానున్న 40 రోజులు అతి ప్రాముఖ్యం అని, ప్రతీ బూత్‌లో పోలింగ్ సరళి పెంచేందుకు గ్రామస్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీలు, గృహసారధులు, కన్వీనర్లు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు రావణాసురుడికి, రాముడికి మధ్య జరగబోయేదని, రాముడైన మన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కష్టపడి పనిచేయాలని కోరారు. అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకురాలు శోభ హైమావతి దేవి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ గుమ్మ తనూజరాణి మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగనన్న ఎన్నో పథకాలు అమలుచేశారన్నారు. వైద్యురాలిగా పనిచేస్తున్న తనకు ఈ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం మాట్లాడుతూ పార్టీలో కష్టబడిన వారికి సముచిత స్థానం దక్కుతుందనడంలో తానే నిదర్శనమన్నారు. ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి దిమ్మ దిరిగేలా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజారీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కుంభా రవిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ నిర్మాణానికి విశేషంగా కష్టపడి పనిచేసినట్టు తెలిపారు. అరకులోయలో పార్టీ అభ్యర్థులను గెలిపించి, జగనన్నకు గిఫ్ట్‌గా ఇద్దామన్నారు. చంద్రబాబు ఎన్నికల కమిషన్‌ను అడ్డం పెట్టుకుని కుట్ర రాజకీయాలు చేస్తున్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు లొక్కోయి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, ఎంపీపీ ఉషారాణి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, సర్పంచ్‌లు సుస్మిత, రాధిక, స్వచ్ఛభారత్ డైరక్టర్ సోమేశ్వరి, యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు ఎల్‌బీ కిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు పాల్గొన్నారు.

పాడేరు ఘాట్‌లో ఘోర ప్రమాదం

- ఏసు ప్రభువు విగ్రహం మలుపు వద్ద అదుపుతప్పిన వ్యాన్
- లోయలోకి దూసుకెళ్లడంతో ఇద్దరు మృతి
- ఐదుగురికి తీవ్రంగా, మరో 23 మందికి స్వల్పగాయాలు
- క్షతగాత్రులను బయటకు తీసిన ప్రయాణికులు, పోలీసులు
- బాధితులంతా ఒడిశాకు చెందిన వలస కూలీలు



సంఘటన స్థలం వద్ద సహాయక చర్యలు







క్షతగాత్రులకు పాడేరు ఆస్పత్రిలో సేవలు అందిస్తున్న వైద్యులు

సాక్షి,పాడేరు: పాడేరు ఘాట్‌లోని ఏసు ప్రభువు విగ్రహం ఉన్న మలుపులో మినీ వ్యాన్ అదుపుతప్పి లోయలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. మరో 27మందికి తీవ్రంగా, స్వల్పంగా గాయాలయ్యాయి. బుధవారం రాత్రి 10గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

ఉపాధి కోసం బయలు దేరి..

ఒడిశాలోని కోరాపుట్ జిల్లా పాట్టంగి పోలీసుస్టేషన్ పరిధిలోని బాడెంవలస గ్రామానికి చెందిన 29మంది గిరిజనులు విజయవాడలోని గన్నవరం ప్రాంతానికి కూలి పనుల నిమిత్తం మినీ వ్యాన్‌లో బుధవారం సాయంత్రం బయలుదేరారు. ఘాట్‌లోని ఏసు ప్రభువు విగ్రహం మలుపు వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. సిరగం జయంతి(17) అనే గిరిజన యువతి వ్యాన్ కింద చిక్కుకుని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందింది. మిగతా 29 మందిని 108 వాహనాల్లో హుటాహుటిన పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు.వీరిలో తీవ్రగాయాలకు గురైన సొన్ను (38) చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఐదుగురి పరిస్థితి విషమం..

తీవ్రంగా గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. వీరిలో ఐదుగురిని కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. సింహాచలం అనే గిరిజనుడు కడుపులో పేగులు బయటకు రావడంతో వైద్యులు అత్యవసర వైద్యం అందిస్తున్నారు. అయితే అతని పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విశ్వామిత్ర, వైద్యులు కృష్ణారావు తక్షణ వైద్యసేవలు అందిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఘాట్ మార్గంలో వెళ్లే ప్రయాణికుల సహకారంతో క్షతగాత్రులను బయటకు తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి



బుంగాపుట్టులో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

ముంచంగిపుట్టు: మండలంలోని మారుమూల బుంగాపుట్టు పంచాయతీ పోలింగ్ కేంద్రం ఏర్పాటుచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు సర్పంచ్ జర్రెల నోయిన, స్థానికులు పంచాయతీ కేంద్రం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రం ఏర్పాటుచేస్తామని అధికారులు ప్రకటించి, విస్మరించారన్నారు. దీంతో గత ఎన్నికల్లో ఓటు వేయకుండా బహిష్కరించామన్నారు.

పంచాయతీలో 1600 ఓట్లు ఉన్నాయని, గ్రామంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఎన్నికలు బహిష్కరిస్తామన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ రఫీజాన్‌ను వివరణ కోరగా ప్రస్తుతం ఎన్నికల ఏర్పాట్లు జరుగుతున్నాయని, పరిస్థితుల బట్టి బుంగాపుట్టు లేక లక్ష్మీపురంలలో ఉన్నతాధికారుల సూచనల మేరకు పోలింగ్ బూత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ట్రాక్టర్ బోల్తా - వ్యక్తి మృతి



మృతుడు రాజుబాబు

కొయ్యూరు: ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో గొలుగొండ మండలం చోద్యం గ్రామానికి చెందిన గుడివాడ రాజుబాబు(28) మృతి చెందాడు. ఎస్ఐ రామకృష్ణ బుధవారం తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్ డ్రైవర్ రాజుబాబు చింతపల్లి నుంచి చోద్యం గ్రామానికి ఖాళీ ట్రాక్టర్‌ను మంగళవారం తీసుకువస్తున్నారు. బట్టపనుకుల పంచాయతీ కాట్రగెడ్డ సమీపంలోని మలుపు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ట్రాక్టర్ కింద ఉండిపోయిన రాజుబాబు తలకు గాయమైంది. దీంతో అతనిని వెంటనే కృష్ణాదేవిపేట ఆస్పత్రికి తరలించి అక్కడ నుంచి నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి రాజుబాబు మృతి చెందినట్టు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామకృష్ణ చెప్పారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకుందాం



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనంతబాబు

రంపచోడవరం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్(అనంతబాబు) తెలిపారు. రంపచోడవరం మండలంలో కె.యర్రంపాలెంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అమాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ ఒక్కరికీ వివిధ పథకాల ద్వారా లక్ష రూపాయల నుంచి రూ.2 లక్షల వరకు వారి వారి అకౌంట్లలో జమ అయ్యాయన్నారు. మండల కేంద్రంలోని సచివాలయ పరిధిలో రూ.7 కోట్ల పైగా సంక్షేమ పథకాల ద్వారా ప్రజలందరికి లబ్ధి చేకూరిందన్నారు. అలాగే గ్రామాలలో కూడా తాగునీరు అందించామని, రోడ్లు నిర్మించామని, నాడు-నేడు ద్వారా పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. ప్రజల వద్దకే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకొందామని తెలిపారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పండా కుమారి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలన మరో స్వర్ణయుగం

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



బోదునూరులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

కూనవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన పేదల పాలిట స్వర్ణయుగం అని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండల పరిధిలో పెదార్కూరు, బండారు గూడెం, రేపాక, బోదునూరు, పాలగూడెం, మెట్టరామవరం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 99 శాతం ఎన్నికల హామీలను నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టాక సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిందని, పేదల మోములో చిరునవ్వులు చూస్తున్నామని ఆమె పేర్కొన్నారు. మండలంలో అభివృద్ధి, సంక్షేమానికి రూ.130 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఎమ్మెల్యే తెలిపారు. పేదలకు మేలు జరగాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంను చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను గతం కంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు దీకొండ గంగాధర్‌రావు, అరవా వెంకటరామారావు, మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జాబాబు, సర్పంచ్‌లు కారం పార్వతి, సున్నం అభిరామ్, సోందె పాపారావు, భరతమూర్తి, పూసం ప్రసాద్, సవలం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ ఆదాపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ వేణు, ఉపాధ్యాయులు

జి.మాడుగుల: విద్యుత్ శక్తిని ఆదా చేయండి...పర్యావరణాన్ని కాపాడండని గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గల ఏపీటీడబ్ల్యూఆర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు పర్యావరణ జీవన శైలి, విద్యుత్ పొదుపు తదితర అంశాలపై బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. పాఠశాలలో ఎనర్జీ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఆదా- పర్యావరణ పరిరక్షణ అంటూ నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

161 కిలోల గంజాయి స్వాధీనం



నిందితులు, స్వాధీనం చేసుకున్న గంజాయితో పోలీసులు

చింతపల్లిరూరల్: మండలంలోని కిటుముల పంచాయతీ చీమలపాడు గ్రామ శివారులో మైదాన ప్రాంతాలకు తరలించేందుకు పొదల్లో దాచి ఉంచిన 150 కిలోల గంజాయిని బుధవారం స్వాధీనం చేసుకుని, ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్టు స్థానిక సీఐ రమేష్ తెలిపారు. ఒడిశా రాష్ట్రం నుంచి గుర్రాలపై గంజాయిని తరలించి, ఇక్కడ నిల్వ చేశారని చెప్పారు. గంజాయి రవాణాకు సహకరించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.7.5 లక్షలు ఉంటుందని సీఐ చెప్పారు. ఈ దాడిలో స్థానిక ఎస్ఐ అరుణ్ కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని సీతగుంట గ్రామ సమీపంలో ఆటోలో తరలిస్తున్న 11 కిలోల 660 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపారు. ఆంధ్ర,ఒడిశా సరిహద్దులో బుధవారం తనిఖీలు చేసినట్టు చెప్పారు. ప్రయాణికులతో ఒడిశా రాష్ట్రం పాడువ నుంచి పెదబయలు వస్తున్న ఆటోలో గంజాయి ఉన్నట్టు గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. ఇద్దరు నిందితుల్లో ఒకరిని పట్టుకోగా, మరో వ్యక్తి పరారైనట్టు చెప్పారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ తహసిల్దార్ రంగారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఢిల్లీ అభిమానుల కేరింతలు



కేకేఆర్ విజయోత్సాహం



హాయ్..



ఫ్లకార్డు ప్రదర్శిస్తున్న గంభీర్ ఫ్యాన్



అభిమానుల ఉత్సాహం



బౌండరీ లైన్ వద్ద బంతిని అడ్డుకుంటున్న వార్నర్







కేకేఆర్.. హుషార్

ఫోర్లు, సిక్సర్ల మోతతో కోల్‌కతా నైట్‌రైటర్స్ **బ్యాటర్లు విశాఖలో** పరుగుల సునామీని **సృష్టించి.. అభిమానుల్లో** కావాల్సినంత జోష్‌ను నింపారు. **ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను** ఊచకోత కోసి ఐపీఎల్ చరిత్రలోనే **రెండో అత్యధిక స్కోర్** సాధించారు. ఇక్కడి వైఎస్ **రాజశేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ** స్టేడియంలో బంతులు బౌండరీలు దాటుతుంటే..

కేకేఆర్ అభిమానులు కేరింతలు కొడుతూ ప్రతీ బంతిని ఆస్వాదించారు. హోం జట్టుగా బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులతో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్ అభిమానులతో స్టేడియం నిండిపోయింది. కేరింతలు కొడుతూ ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. కేకేఆర్ బ్యాటర్లు సునీల్ నరైన్, రఘువంశీ, ఆండ్రీ రస్సెల్ 'రన్'రంగం సృష్టించగా.. డీసీ తరఫున రిషభ్ పంత్, ట్రిస్టన్ స్టబ్స్ మెరుపులు మెరిపించారు. అయితే భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ కాపిటల్స్‌పై చతికిలపడి ఓటమి పాలైంది. ఈ సీజన్‌లో విశాఖ క్రికెట్ అభిమానులకు డీసీ, సీఎస్‌కే, కేకేఆర్ జట్లు మంచి అనుభూతిని పంచాయి.

– విశాఖ స్పోర్ట్స్

రస్సెల్

- విశాఖ క్రీడాభిమానులు సీఎస్‌కే జరిగిన మ్యాచ్‌కు టాస్‌కు గంటముందే స్టేడియంలోకి చేరుకున్నారు. ఈ సారి అంత జోష్ కనిపించలేదు. మెల్లమెల్లగా క్రీడాభిమానులు రావడంతో మొత్తానికి గ్యాలరీలు నిండాయి.
- స్థానిక ఆటగాళ్లు రికీబుయ్(డీసీ), కె.ఎస్.భరత్(కేకేఆర్) బెంచ్‌కే పరిమితమయ్యారు.
- కోల్‌కతా నైట్‌రైడర్స్ అధినేత షారుఖ్ ఖాన్ స్టేడియం డకౌట్‌లో సందడి చేశారు. జట్టు ఆటగాళ్లు సిక్సర్లు, ఫోర్ల మోత మోగిస్తుంటే.. చప్పట్లతో వారిని ప్రోత్సహించారు.
- ఢిల్లీ క్యాపిటల్స్ యజమాని పార్థ్ జిందాల్ మ్యాచ్‌కు హాజరయ్యారు.